NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2008

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 8 pages.
2. Read the instruction to each question carefully.
3. Answer all questions.
4. All answers must be in TELUGU.
5. You may use the last 4 pages of the answer book for rough work. Strike off all rough work before handing in your answer book.

---

IEB Copyright © 2008 

## 1 - భాగము

ఈ క్రింద ఇచ్చిన వాటిలో మీకు నచ్చిన అర పేజీ (½ page) దాదాపు 75 నుండి 100 పదములు వచ్చేటట్లు వ్రాయండి:

1.1 మన మాతృభాష తెలుగు

1.2 దీపావళి

1.3 ఈ ప్రపంచంలో ఉన్న, కొన్ని మంచి జంతువులు

1.4 ఒక సంతోషకరమైన సంఘటన

1.5 మీ జీవితంలో జరిగిన చెడ్డ సంఘటన

1.6 నా జీవిత లక్ష్యం

**30 marks**

## 2 - భాగము

2.1 మీ స్నేహితులను మీ పుట్టిన రోజు పండుగకు ఆహ్వానిస్తూ ముఖ్య విషయాలను పోస్ట్ కార్డ్ పై వ్రాసి ఆహ్వానం పంపాలి (8)

2.2 ఈ క్రింది ఇచ్చిన SMS తిరిగ సరియైన అర్థం వచ్చేటట్లు వ్రాయండి

IEB Copyright © 2008

"ఈ రోజే వచ్చాను - నేను క్షేమం - మీరందరూ ఎలా ఉన్నారు - ఇండియా నుండి - నమస్కారములు - రేపు మా ఇంటికి రండి - ధన్యవాదములు - చూడాలని ఉంది - మిమ్మల్ని" (7)

2.3 మీరు మీ మామయ్యని చూడటానికి వెళ్ళారు. అక్కడ మీ అల్లుడు తెలుగు నేర్చుకుంటున్నారు. మీకు కూడ తెలుగు నేర్చుకోవాలని కోరిక కలిగింది. మీకు తెలుగు నేర్చుకోవటానికి కావలసిన పుస్తకముల పట్టిక మీ నాన్నగారికి వ్రాయండి (8)

2.4 మీరు ఒక కంపెనీకి మేనేజరు. మీరు అత్యవసరమైన మీటింగ్‌కి వెళుతూ మీ గుమాస్తాకి ఆ రోజు వచ్చిన ఉత్తరములు అన్నీ తీసుకొని రమ్మని, ఆ రోజు అప్పాయింట్‌మెంట్స్ అన్నీ రద్దు చేయమని మరియు వచ్చేటుప్పుడు బ్యాంక్ నుండి రెండువేలు తీసుకొని రమ్మని చెపుతూ, ఒక గమనిక ఉత్తరం (short note) వ్రాయండి. (7)

**30 marks**

IEB Copyright © 2008

## 3 - భాగము

3.1 ఈ క్రింద ఇచ్చిన పేరాను 1/3 వంతుకు తగ్గించి వ్రాయండి : (10)

### మా ఇల్లు



నా పేరు రమ. నేను రెండవ తరగతి చదువుతున్నాను. మా ఇల్లు చాలా అందంగా ఉంటుంది. మా ఇంట్లో మా అమ్మ నాన్న, నేను తమ్ముడు ఉంటాం. మా అమ్మా నాన్న మమ్మల్ని ఎంతో ముద్దుగా చూసుకుంటారు. మా నాన్న బొమ్మలు ఇస్తారు. మేము వాటితో ఆడుకుంటాం. అమ్మ మిఠాయిలు పెడుతుంది. వాటిని ఇంట్లో అందరం తింటాం.

మా ఇంటి వెనక పెరడు ఉంది. అందులో రకరకాల పూలమొక్కలు ఉన్నాయి. అవి రోజూ పూలు పూస్తాయి. కొబ్బరి చెట్లూ, జామ చెట్లూ కూడా ఉన్నాయి. కొబ్బరి బోండాలు, జామ పండ్లు అంటే మాకెంతో ఇష్టం.

మా ఇంటి పెరట్లో ఒక బావి ఉంది. మేము రోజూ ఆ బావిలోని నీళ్ళు తోడి పూలమొక్కలకూ, చెట్లకూ పోస్తాం. కూరగాయల మొక్కలు కూడా పెరట్లో పెంచుతాం. బెండకాయలు, టమాటాలు, వంకాయలు, చిక్కుడు కాయలు బాగా కాస్తాయి. తోటకూర, గోంగూర, మెంతికూర కూడా పెరట్లో పెరుగుతాయి.

మా ఇంటి ముందు పెద్ద వేప చెట్టు ఉంది. మేము దాని నీడలో ఆడుకుంటాం. అందుకే మా ఇల్లంటే మాకెంతో ఇష్టం.



3.2 ఈ క్రింద ఇచ్చిన సంభాషణలను చదివి ఈ ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

# రెండు పిల్లులు, ఒక కోతి

అనగనగా రెండు పిల్లులు. ఒకటి నల్లపిల్లి ! ఒకటి తెల్లపిల్లి! రెండు పిల్లులూ కలిసి ఎక్కడినుంచో ఒక రొట్టెను తెచ్చుకొని, ఒక చెట్టు కిందికి చేరినాయి.

నల్లపిల్లి: ''ఏయ్ తెల్లపిల్లీ ! ఈ రొట్టెలో
పెద్ద వాటా నాది ! చిన్న వాటా నీది!''

తెల్లపిల్లి: ''దొంగవేషం వేయకు !
మన కిద్దరికీ చెరోసగం పంచుతావా ? లేదా ?''

నల్లపిల్లి: ''అట్లా దెబ్బలాడితే, నీకు రవ్వంతైనా
పెట్టను ! పోపో ! ఏమి చేస్తావు నన్ను?''

తెల్లపిల్లి: ''రొట్టెను ఇద్దరం కలిసి తెచ్చుకొన్నాము.
కనుక సమానంగా తినడం న్యాయం!''

నల్లపిల్లి: ''ఈ రొట్టె, సమానంగా విరగదు. నేనెక్కువ
కష్టపడినాను కనుక నా కెక్కువ వాటా కావలె!''

ఈ విధంగా కస్సుబుస్సులాడుకునే పిల్లుల్ని ఆ చెట్టుమీద కూర్చున్న కోతి ఒకటి చూసింది. ఆ రొట్టెను కాజేయవలెననుకొని, కిందికి దూకింది !

కోతి: ''పిల్లులారా ! పిల్లులారా !
ఎందుకు మీకీ దెబ్బలాట ?
రొట్టెలో వాటాలు తెగలేదా ?
అందుకేనా ఈ కీచులాట !
నేను మీకు పంచుతాను రండి !
రొట్టె నిట్లా నా కివ్వండి !''

పిల్లులు కోతి మాటలు నమ్మినాయి. కోతి దగ్గరకు చేరినాయి. రొట్టెను కోతి కందించినాయి.

కోతి : ''చూడండి ! రొట్టెను ముక్కలు చేస్తాను
చెరో సగం మీ కందిస్తాను''

అంటూ రొట్టెను రెండు ముక్కలుగా విరిచింది. కానీ ఒకటి పెద్దది. రెండోది చిన్నది. పిల్లులు తెల్లబోయినాయి.

కోతి : ''అయ్యో ! హెచ్చూ తగ్గా వచ్చింది !
అయినా, కంగారేముంది !
చూడండి ! రెండూ సరిచేస్తాను !
చెరిసగమూ ఇస్తాను !''

అంటూ పెద్దముక్కను కోతి తన నోట్లో పెట్టి కొద్దిగా కొరికింది. రెండు ముక్కల్నీ పిల్లులకు చూపించింది !

పిల్లులు : ''మళ్లీ హెచ్చూ తగ్గూ వచ్చింది
మా కిది ఎంతో ఇబ్బంది''

అన్నాయి. కోతి రెండు ముక్కల్నీ సమానంగా చేసే వంకతో మొత్తం రొట్టె నంతటినీ మింగివేసి గబుక్కున చెట్టు మీదికి ఎగిరి గంతులువేస్తూ పండ్లిగిలించి, వేళాకోళం చేస్తూ వెళ్లిపోయింది !

పిల్లులు బిక్కమొగం వేసుకొని కోతిని చూస్తూ నిలబడిపోయినాయి. ''మన తగవు మనమే తీర్చుకొంటే బాగుండేది ! ఈ కోతిని నమ్మి మోసపోయినాము. మనకేమి మిగిలింది?'' అన్నది తెల్లపిల్లి!

నల్లపిల్లి : "మనకేమి మిగిలింది?
ఆకలి మిగిలింది ! కోపం మిగిలింది !
ఏడుపు మిగిలింది !

అంటూ ఏడ్చింది ! ''మనమింకెప్పుడూ తగవులాడుకోవద్దు !'' అన్నది తెల్లపిల్లి. రెండు పిల్లులూ చెంపలు వేసుకొన్నాయి.

IEB Copyright © 2008

3.2.1 రొట్టెలో పెద్దవాటా అడిగిందెవరు ? (2)

3.2.2 పిల్లులను చూసినది ఎవరు ? (2)

3.2.3 కోతి పిల్లులను ఏమని పలకరించింది ? (2)

3.2.4 పిల్లులకు మిగిలింది ఏమిటి ? (2)

3.2.5 చివరికి తెల్లపిల్లి ఏమన్నది ? (2)

**[10]**

3.3 <u>పదకేళి</u>

Identify the Telugu words from the clues given in English.

English word:

3.3.1 Festival of Lights

3.3.2 animals

3.3.3 happiness

3.3.4 ambition

3.3.5 Telugu Language

3.3.6 incident

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| నా | వా | ర | ము | సో | మ | గు | ట | తె |
| దీ | డి | య | స | ం | ఘ | ట | న | లు |
| పా | క | స | ం | తో | ష | ము | హా | గు |
| వ | న | రు | తో | డ | ప | ట | జ | భా |
| ళి | జీ | వి | త | ల | క్ష్య | ం | ద | ష |
| కె | ల | జ | ం | తు | వు | లు | బ | గ |

**[6]**

IEB Copyright © 2008 

3.4 ఈ క్రింది ఇచ్చిన క్రియలను మిగిలిన రెండు కాలములలో వ్రాయండి :

3.4.1 బడికి వెళ్ళాను (2)

3.4.2 అన్నం తింటున్నాను (2)

3.4.3 సినిమా చూస్తాను (2)

**[6]**

3.5 ఈ క్రింది వాక్యములను ఆంగ్లంలో వ్రాయండి :

3.5.1 శుభ్రమైన దుస్తులు ధరించుము. (2)

3.5.2 చక్కగా ఆటలు ఆడుకో. (2)

3.5.3 దైవ ధ్యానం మరువవద్దు. (2)

3.5.4 మితిమీరి తినవద్దు. (2)

**[8]**

**40 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2008